<u>విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్</u>

పత్రికా ప్రకటన తేది.12-05-2017.

# ప్రైవేట్ మరియు గవర్నమెంట్ కార్యాలయాల్లో మహిళా కమీటీల ఏర్పాటుపై అవగాహనా

ఈ రోజు వాసవ్య మహిళా మండలినందు వాసవ్య మహిళా మండలి మరయు విజయవాడ నగర పోలీసు వారి మహిళా మిత్ర వాలంటీర్లు మరయు కో-ఆర్డినేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో, మహిళలపై వేధింపులను అరికట్టేందుకు కమీటీలపై ఏర్పాటు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మహిళా మిత్ర వాలంటీర్లు, విజయవాడ నగర పోలీసు మహిళా మిత్ర కో-ఆర్డినేటర్లు మరియు వివిధ ఎన్.జి.ఓస్. మెంబర్లు ఈ సమావేశానికి హజరయ్యారు.

ఈ సమావేశానికి, శ్రీమతి చెన్నుపాటి విద్య ఎక్స్.యం.పి, డాక్టర్. కీర్తి, వాసవ్య మహిళా మండలి సభ్యులు, శ్రీ పాలరాజు, ఐ.పి.ఎస్, డి.సి.పి లా అండ్ ఆర్డర్-2, శ్రీ అశోక్ కుమార్, ఐ.పి.ఎస్, డి.సి.పి అడ్మిన్ మరయు ఇతరులు హజరయ్యి, పైవిషయాలపై హజరయిన వారికి అవగాహన కల్పించారు.

ముఖ్యంగా తెలియపరిచేది ఏమనగా సెక్సువల్ హెరాస్మెంట్ ఇన్ వర్కింగ్ ప్లేస్ యాక్ట్ 2013 ప్రకారం, ప్రతి కాలేజీ, ఇన్స్టిట్యూట్, హోటల్, రెస్టారెంట్లు మరి ఏ ఇతర సంస్థలో నైన 10 అంతకంటే ఎక్కువ మహిళలు పని చేసే చోట తప్పనిసరగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలి అని తెలియ చేమడం జరిగింది.

కార్యాలయాలలో పని చేసే మహిళలు తమకు ఎదురయ్యే వివిధ రకాల వేధింపులను ఎట్లా ఎదుర్కొవచ్చు వివరిచడం జరిగింది. వారికి ఎదురయ్య సమస్యలు ఇంటర్నల్ కమీటీలకు తెలియజేయడం ద్వారా, వారు దానికి కారకులైన వారిపై సరయిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి చట్టపరమైన రక్షణ కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.

--- xx ---